

గీతంలో డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్ ప్రాయోజిత బిఎస్సీ కోర్సు

విశాలాంధ్ర - మధురవాడ: ప్రముఖ ఔషధ పరిశ్రమ డాక్టర్ రెడ్డీస్‌ల్యాబ్ గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయనిక శాస్త్ర విభాగంతో కలిసి ప్రారిశ్రామిక అవసరాలను అనుగుణంగా నిర్వహిస్తున్న బిఎస్సీ కెమిస్ట్రీ డిగ్రీ కోర్సుల తరగతులు శుక్రవారం ప్రారంభం అయ్యాయి. విద్యార్థుల ఎంపికతోపాటు వారి చదువుకు అయ్యే వ్యయాన్ని సహితం డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్ పూర్తిగా భరించడం అభినందనీయమని తరగతుల ప్రారంభ సందర్భంగా స్కూల్ ఆఫ్ సైన్స్ కెమిస్ట్రీ విభాగం అధిపతి ప్రొఫెసర్ ఎన్‌విఎస్ వేణుగోపాల్ పేర్కొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్ మానవ వనరుల విభాగం మేనేజర్ ఎం.లక్ష్మిదుర్గా, కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.సురేష్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

కార్మికులు ఉద్యమాలకు సిద్ధం కావాలి

ఘనంగా ఏఐటీయూసీ వ్యవస్థాపక దినోత్సవం

విశాలాంధ్ర - విశాఖ: భారత కార్మిక వర్గ మాతృ సంస్థ ఏఐటీయూసీ 105వ వ్యవస్థాపక దినోత్సవాన్ని అత్యంత ఘనంగా పూర్ణా మార్కెట్లో కళాసీలు నిర్వహించారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎం.మన్మధరావు మాట్లాడుతూ 1920లో అక్టోబర్ 31న బొంబాయిలో ఏఐటీయూసీ ఆవిర్భవించిందని తెలిపారు. నేటికి 105 సంవత్సరాలు అయిందని, దేశంలో 100 సంవత్సరాలు చరిత్ర గల కార్మిక సంఘం మరొకటి లేదని అన్నారు. ఏఐటీయూసీకి అఖిల భారత స్థాయిలో స్వతంత్ర సమరయోధులు లాలా లజపతిరాయ్, సుభాష్ చంద్రబోస్, బాలగంగాధర్ తిలక్, పండిట్ జవహర్ లాల్ నెహ్రూ అధ్యక్షులుగా పనిచేశారని అన్నారు. నేడు దేశంలో ఉన్న కార్మిక వర్గానికి దిక్సూచిగా ఉంటూ అనేక హక్కులు సమస్యలు పరిష్కరించడంలో ముందు ఉందని చెప్పారు. నేడు అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దు చేసి కార్మికు వర్గానికి ద్రోహం తలపెట్టే విధంగా నాలుగు లేబర్ కోడ్స్‌ను తీసుకొచ్చి యాజమాన్యాల ప్రయోజనాలు కాపాడుతోందని విమర్శించారు. పిఎఫ్, ఈఎస్ఐ గ్రాడ్యుటీ, ఇన్సూరెన్స్ వంటి సౌకర్యాల అమలకు ప్రయత్నించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మేస్త్రిలు ఏ.పైడ్రాజు, ఎం.కృష్ణ, సిహెచ్.శ్రీనివాసరావు, బంగారు నాయుడు, జి.సూరిబాబు, బి.సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

పెదగంట్యాడ: దేశంలోనే తొలి కార్మిక సంఘమైన ఏ.ఐ.టి.యూ.సి కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరు సాగిస్తోందని సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ కార్యదర్శి ఏ.జె.స్టాలిన్ స్పష్టం చేశారు. పెద గంట్యాడ పోతిన సన్యాసి రావు భవన్ వద్ద శుక్రవారం ఏ.ఐ.టి. యూ.సి 105వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు స్టాలిన్ ముఖ్య అతిథిగా హాజరై ఏ.ఐ.టి.యూ.సి పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం ఏ.ఐ.టి.యూ.సి రాజీ లేని పోరు సాగిస్తోందని అన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను 4 కోడ్‌లుగా మార్చి కార్మిక వర్గాన్ని నిర్వీర్యం చేసిందని అన్నారు. ఏ.ఐ.టీ.యూ.సి నాయకులు ఎల్లేటి శ్రీనివాస్‌రావు అధ్యక్షతన జరిగిన ఈ వేడుకల్లో సీపీఐ కార్యదర్శులు జి.ఆనంద్, పెదపూడి దుర్గారావు, కె.పోతన్న, పల్లేటి పోలయ్య, టి.చంద్ర శేఖర్, పి.పద్మ, కృష్ణ, ఏ.ఐ.టి.యూ.సి నాయకులు ఏ.మసేన్‌రావు, గోవింద రెడ్డి, అప్పల రెడ్డి, ఎన్.చిన్నారావు పాల్గొన్నారు.

మల్కాపురం: పారిశ్రామిక ప్రాంతంలో సింధియా జంక్షన్ వద్ద ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఏఐటీయూసీ పతాకాన్ని రాష్ట్ర కార్యవర్గ నాయకులు కాంద్రేగుల సత్యాంజనేయ ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 44 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని, కనీస వేతనం 26000 కాంట్రాక్ట్ కార్మికులకు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ పారిశ్రామిక ప్రాంతం కన్వీనర్ గుడాల రాంబాబు, హిందుస్థాన్ షిప్ నాయకులు మధుసూదన్‌రావు, గండి అప్పారావు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

విశాఖ సిటీ: జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం, వీధి విక్రయదారుల కార్మిక సంఘం, ఆర్టీసీ లైసెన్స్ కళాసి యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద ఏఐటీయూసీ ఎర్ర జెండాను ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పడాల రమణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న 44 చట్టాలను 4 కోడ్‌లుగా కుదించడం వల్ల కార్మిక వర్గానికి తీవ్ర నష్టం కలిగిందన్నారు. 50 సంవత్సరాలు ఉన్నవారికి సామాజిక పెన్షన్ కింద నెలకు 6000 ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఏఐటీయూసీ నాయకులు కోట సత్తిబాబు, కోటాన ఆనంద్, భీంపల్లి రాము, కృష్ణారావు, సూర్యనారాయణ, నాగేశ్వరరావు, శ్రీను, అప్పలరాజు, ఈశ్వరరావు, నూకరాజు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

జీవీఎంసీ కార్యాలయం వద్ద

ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవాన్ని జీవీఎంసీ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ కేక్ కట్ చేసి కార్మికులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు పడాల రమణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ ఉద్యోగులకు రావాల్సిన.డి ఏ, సరెండర్ లీవ్‌లు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ సకాలంలో అందించక పోవడంతో ఆర్థిక ఇబ్బందులతో సతమతం అవుతున్నారని అన్నారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ పద్ధతుల్లో పనిచేసిన కాంట్రాక్టర్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ఎంప్లాయిస్ యూనియన్ ఏఐటియుసి నాయకులు కే.సత్యనారాయణ, లింగాల వెంకటేష్, బంగారి దుర్గారావు, కొర్రాయి వాసు, సబ్బి రమేష్, పిట్టా కిషోర్, డోలా ప్రసాద్, అర్జున్, కోలా గురుమూర్తి, ఒమ్మి కృష్ణ, లీలా ప్రసాద్, బొట్టా వాసు, దుర్గారావు, కరుణాకర్ పాల్గొన్నారు.

గాజువాక: ప్రజా సేవకు స్వస్తి చెప్పి అదానీ అంబానీ సేవలో తరిస్తున్న పాలకుల తీరు మార్చుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పని గంటల పెంపు ఉత్తర్వులు తక్షణమే ఉపసంహరించుకోవాలని ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యుడు డాక్టర్ బూసి వెంకటరావు డిమాండు చేసారు. ఏఐటీయూసీ 105వ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం స్టీలు ప్లాంటు లేబర్ గేటు వద్ద పతాకావిష్కరణ కార్యక్రమంలో వెంకటరావు మాట్లాడుతూ ప్రజల జీవన భద్రత కోసం ఎల్ఐసిలో దాచుకున్న 32 వేల కోట్ల రూపాయలు అదానికి మోడీ దారాదత్తం చేయడం, సంపద సృష్టి ముసుగులో చంద్రబాబు వందల ఎకరాల భూములు కంపెనీలకు కట్టబెట్టే విధానం మారాలన్నారు. కార్మికులు 140 ఏళ్ల నాడు పోరాడి సాధించుకున్న 8 గంటల పని హక్కును కాలరాసి పనిగంటలను 12కు పెంచడం అన్యాయం అన్నారు. బస అప్పల రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తుఫాన్ బిరువా, దల్లి అప్పల రెడ్డి, పి.శ్రీవాస్, పిలక అప్పల రెడ్డి, ఎన్.తులసి, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

ఉక్కు నగరంలో

కార్మికుల హక్కుల కోసం ఏ.ఐ.టి.యూ.సి నిరంతరం పోరు సాగిస్తోందని స్టీల్ ఏ.ఐ.టి.యూ.సి ప్రధాన కార్యదర్శి డి.ఆదినారాయణ పేర్కొన్నారు. ఉక్కు నగరంలో శుక్రవారం ఏ.ఐ.టి.యూ.సి 105వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఉక్కు మెయిన్ గేట్ వద్ద ఆదినారాయణ ఏ.ఐ.టి.యూ.సి పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను 4 కోడ్‌లుగా మార్చి కార్మిక వర్గాన్ని నిర్వీర్యం చేసిందని విమర్శించారు. కార్మికుల హక్కుల సాధనకు శ్రామిక వర్గం పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. స్టీల్ ఏ.ఐ.టి.యూ.సి కార్యాలయం వద్ద ఏ.ఐ.టి.యూ.సి రాష్ట్ర సమితి సభ్యులు కడిమి రాజ బాబు ఏ.ఐ.టి.యూ.సి పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు ఏ.మసేన్‌రావు, డి.దేముడు, జి.జయ తదితరులు పాల్గొన్నారు.

పెందుర్తి: ఏఐటీయూసీ 106వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని 93, 94 వార్డుల్లో ఏఐటీయూసీ పతాకావిష్కరణను చిరు వ్యాపారస్తుల కార్మికులు ఘనంగా నిర్వహించారు. శ్రీ ముత్యమాంబ కార్మికుల సంఘం గౌరవ అధ్యక్షులు వై.రాంబాబు ఏఐటీయూసీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మొట్ట మొదటి కార్మిక సంఘం ఏఐటీయూసీ అని స్థాపించిందన్నారు. ప్రస్తుతం బీజేపీ ప్రభుత్వం ఆ కోడ్‌లను రద్దు చేసి 4 చట్టాలుగా మార్చి కార్మిక హక్కులను హరించే విధంగా విధానాలు రూపొందించిందని విమర్శించారు. కార్పొరేట్ సంస్థలకు అజెండాగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. కార్మికుల అందరూ ఐక్యతతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో 93, 94 వార్డు కమిటీల నాయకులు ఈశ్వరరావు, రాజు, దామోదర్, సోమేశ్వరరావు, త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

మధురవాడ: వీధి విక్రయదారుల హక్కుల పరిరక్షణకు అఖిలభారత కార్మిక సంఘం స్థానిక కమిటీలు వేసి ఉద్యమించాలని ఆంధ్రప్రదేశ్ వీధి విక్రయదారులు కార్మిక ఫెడరేషన్ రాష్ట్ర సమితి ప్రధాన కార్యదర్శి తెద్దు వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ 106వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా జీ.వీ.ఎం.సీ 8వ వార్డు పరిధి నగరంపాలెం రోడ్డు వద్ద ఏఐటీయూసీ పతాకాన్ని ఆయన శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో మహనీయులు కార్మికుల హక్కుల రక్షణకు బ్రిటిష్ సామ్రాజ్యానికి ఎదురు నిలబడి అనేక ఉద్యమాల పోరాటాలు చేసారని, నాటి స్ఫూర్తితో వీధివిక్రయదారుల కార్మిక ఫెడరేషన్ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మధురవాడ ఏరియా సిపిఐ నాయకులు వి.సత్యనారాయణ, ముఠా కార్మికుల సంఘం నాయకులు ఎం.బంగారయ్య, ఎన్.సన్నీయమ్మ, తానీస, ఎం.నర్సింగ్‌రావు, శ్రీను, రవి తదితరులు పాల్గొన్నారు.

భీమిలి: ఆంధ్రప్రదేశ్ వీధివిక్రయదారుల కార్మిక ఫెడరేషన్ (ఏఐటీయూసీ) అనుబంధం రాష్ట్ర ఏఐటీయూసీ మాతృ సంస్థ తీర్మానాన్ని అనుచరించి రాష్ట్ర సమితి ప్రధాన కార్యదర్శి తెద్దు వెంకటేశ్వరరావు ఇచ్చిన పిలుపులో భాగంగా ఏఐటీయూసీ 106వ వ్యవస్థాపక దినోత్సవం జయప్రదం చేశారు. జీవీఎంసీలో ఉన్న జోనల్లో పరిధిలో పతాకావిష్కరణ చేశారు. మనమంతా ఏకమై హక్కుల సాధనకు జోన్ స్థాయిలో మీటింగ్ ఏర్పాటు చేయాలలని, సుదీర్ఘమైన రికార్డు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ చింతపల్లి పద్మరాజు, జిల్లా కోకన్వీనర్ భీమ, పల్లిరాము, భీమిలి జోన్ జగ్గారావు, త్రినాథ్, వెంకటి, వంశి, వేపగుంట జోన్ తిరునాధరావు, చిరంజీవి, ఉమాదేవి, అప్పారావు, సూర్య భాగ్ జోన్ నాయకులు నందిని శ్రీను, ఆనంద్, ఆసీల్లమెట్ట కేద శెట్టి దుర్గారావు, పి రామకృష్ణ, ఇ.రామారావు, జక్కన్న, నరసింహమూర్తి, మధురవాడ జోన్ సత్యనారాయణ, శన్యాసమ్మ, చాపల శ్రీను పాల్గొన్నారు.

ఏయూలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి

విశాలాంధ్ర - విశాఖపట్నం: ఆంధ్ర విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలను సెనేట్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్ర విశ్వవిద్యాలయ రెక్టార్ ఆచార్య పి.కింగ్, రిజిస్ట్రార్ ఆచార్య కె.రాంబాబు సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా రెక్టార్ ఆచార్య పి.కింగ్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ స్వాతంత్ర్యానంతరం కేంద్ర మంత్రిమండలిలో హోంశాఖ మంత్రి గానూ, భారత దేశ మొదటి ఉప ప్రధాన మంత్రి గానూ బాధ్యతలను నిర్వహించారని గుర్తుచేశారు. భారత దేశం సమైక్యత కొరకు సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా రెక్టార్ ఆచార్య పి.కింగ్ రాష్ట్రీయ ఏక్తా దివస్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ కేంద్రం సంచాలకులు ఆచార్య డి.సింహాచలం, డీన్లు ఆచార్య ఎస్.హరనాద్, ఆచార్య జి.నానాజీ రావు, ఆచార్య టి.వి.కృష్ణ, ఆచార్య వి.భాస్కర రెడ్డి, ఆచార్య వి.ధనరాజ్, ఆచార్య పాల్ డగ్లస్ పాల్గొన్నారు.

అన్నా క్యాంటీన్‌ను తనిఖీ చేసిన వంశీకృష్ణ

విశాలాంధ్ర - వన్‌టౌన్ : దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ టర్నల్ చౌల్ట్రీ అన్న క్యాంటీన్‌ను ఆకస్మితి తనిఖీ నిర్వహించారు. మధ్యాహ్నం భోజన సమయంలో కాంటీన్‌కి వచ్చిన వారితో మాట్లాడి సమయానికి పెడుతున్నారా లేదా ఆహార పదార్థాలు నాణ్యత ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. ఆహార పట్టిక, టోకెన్ కౌంటర్, ఆహార పదార్థాలను వడ్డిస్తున్న స్థలం, డైనింగ్ ఏరియాతో పాటు తాగునీరు అందించే ఏర్పాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ క్యాంటీన్ పరిసరాలు చూసి శుభ్రత రుచి ఉంచాలని, నాణ్యతలో ఎటువంటి సమస్య తలెత్తకూడదన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తుఫాను బాధితులకు నిత్యావసరాలు పంపిణీ

విశాలాంధ్ర - పెందుర్తి: పెందుర్తి నియోజకవర్గం మొంథా తుఫాన్ ప్రభావిత ప్రాంతాల ప్రజలకు నిత్యవసర సరుకులను అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు, నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, ఏపీ ఆయిల్ సీడ్ చైర్మన్ గండి బాబ్జి తదితరులు శుక్రవారం పంపిణీ చేసారు. జీవీఎంసీ 96వ వార్డు పెందుర్తి మహిళా ప్రగతి కేంద్రం సమావేశ మందిరంలో జీవీఎంసీ 96వ వార్డు ఏకలవ్య కాలనీ తుఫాన్ ప్రభావంతో పునరావాస కేంద్రంలో ఉన్న ప్రజలకు అత్యవసర సరుకులతో పాటు తక్షణ ఆర్థిక సహాయం కింద ఒక మనిషికి రూ.1000 గరిష్టంగా కుటుంబానికి మూడు వేల రూపాయల నగదు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి వెంకట అప్పారావు, జీవీఎంసీ జోన్ 8 జోనల్ కమిషనర్ శంకరరావు, అనకాపల్లి జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, జీవీఎంసీ వార్డు కార్పొరేటర్లు రాపర్తి కన్నా, బల్ల శ్రీనివాసరావు, సేనాపతి శంకర్రావు, ముమ్మన దేవుడు, నియోజవర్గం బిజెపి పార్టీ ఇన్‌చార్జ్ గొర్లి రాము నాయుడు, పెందుర్తి పిఏసిఎస్ చైర్మన్ ఐతి సింహాచలం, ఏపీ ఇరిగేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ మడక పార్వతి, ఏఎంసి వైస్ చైర్మన్ గోరపిల్లి సోము నాయుడు, ఏఎంసీ డైరెక్టర్ ఆర్ఎస్ నాయుడు, ఉరిటి గోవింద్, సంతోష్, ముమ్మన సతీష్, గొంతిన హైమవతి, ఎంపీటీసీ గొల్లవిల్లి రమణ, మండల పార్టీ అధ్యక్షులు కొరుపోలు రాము నాయుడు, వార్డు అధ్యక్షులు డిబిఎల్ నాయుడు, కంచిపాటి మధు, రాజేంద్ర ప్రసాద్, పిన్నింటి పార్వతి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ ఐక్యత దినోత్సవం

విశాలాంధ్ర - పద్మనాభం: పద్మనాభం పోలీసుల ఆధ్వర్యంలో జాతీయ ఐక్యత దినోత్సవాన్ని సర్కిల్ ఇన్స్పెక్టర్ సీహెచ్ శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు, విద్యార్థులు, స్థానిక యువత తో కలిసి సమైక్యతా పరుగు నిర్వహించారు. దేశభక్తి నినాదాలతో రన్ ఫర్ యూనిటీని మార్మోగించారు. పోలీసు స్టేషన్ ప్రాంగణం నుండి ప్రారంభమైన ఈ రన్ కృష్ణాపురం స్ప్రింగ్ ఫీల్డ్ పాఠశాల వరకు కొనసాగింది. అనంతరం సీహెచ్ శ్రీధర్ మాట్లాడుతూ దేశ సమానత్వం కాపాడటంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ పాత్ర అపారమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ.సురేష్, ఎ.ఎస్ఐ. సీతాపతి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

తగరపువలస: తగరపువలస అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో భారతజాతి ఐక్యతకు ప్రతీకగా నిలిచిన భారత ఐరన్ మాన్ సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతి నిర్వహించారు. అవంతి కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో రాష్ట్రీయ ఏకతా దివస్ ప్రతిజ్ఞ, ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ బి.మురళీకృష్ణ, డైరెక్టర్ ఎ. చంద్రశేఖర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎల్.ఎస్.హెచ్.షరీఫ్, సమన్వయ కర్తగా బేసిక్ సైన్స్ అండ్ హ్యూమానిటీస్ శాఖాధ్యక్షులు జె.ఆర్.జి.పట్నాయక్, గొందు చినయ్య, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

భీమిలి: స్థానిక ఎస్వీ ఎల్ఎన్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా జాతీయ ఐక్యత దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.సురేఖ మాట్లాడుతూ పౌరులకు ప్రాథమిక హక్కులు ఎంత ముఖ్యమో వాటిని కాపాడవలసినటువంటి బాధ్యత కూడా అంతే ముఖ్యమన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఈపీడీసీఎల్‌లో వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర బ్యూరో- విశాఖపట్నం: ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో శుక్రవారం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సీతమ్మధారలోని కార్పొరేట్ కార్యాలయ ఆవరణలో వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి ఏపీఈపీడీసీఎల్ డైరెక్టర్లు డి.చంద్రం, టి.వనజ, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ కెవి రామకృష్ణ ప్రసాద్, చీఫ్ జనరల్ మేనేజర్లు డి.సుమన్ కళ్యాణి, బి.అశోక్ కుమార్, ఎల్.మహేంద్రనాధ్, ఎల్.దైవప్రసాద్, ఎస్.విజయ్ ప్రతాప్, కార్పొరేట్ కార్యాలయ సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ప్రేమానందరావుకు ఘన సన్మానం

విశాలాంధ్ర - ఆనందపురం: ఆనందపురం జెడ్పీ హైస్కూల్ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు దా కూర్మాన ప్రేమానందరావును పలువురు ఉపాధ్యాయులు శుక్ర వారం ఘనంగా సన్మానించారు. ఆయన ఉద్యోగ విరమణ సందర్భంగా హెచ్ఎం కె.కామేశ్వరరావు ఆధ్వర్యంలో హైస్కూల్‌లో జరిగిన సన్మాన కార్యక్రమంలో పూర్వ ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృత్తి పట్ల నిబద్ధతతో పని చేసిన ప్రేమానంద రావు విద్యార్థులు, తల్లి దండ్రుల ఆదరాభిమానాలు చూరగొన్నట్లు కొనియాడారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ జిల్లా పూర్వ అధ్యక్షులు బి.వెంకట పతిరాజు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

ద్వారకా పోలీసు స్టేషన్‌ను సందర్శించిన సీపీ

విశాలాంధ్ర - విశాఖ క్రైమ్: నగర పోలీసు కమీషనర్ శంఖబ్రత బాగ్చి విశాఖ ద్వారకా పోలీసు స్టేషన్ (లా, ఆర్డర్)ను ఆకస్మికంగా సందర్శించారు. పోలీసు స్టేషన్ మొత్తం పరిశీలించిన సిపి స్టేషన్ ఫైళ్లను, కేసుల ఫైళ్లను నిశితంగా పరిశీలించి, అన్ని రిజిస్టర్లు అప్‌డేట్‌గా ఉన్నవీ, లేనిదీ పరిశీలించారు. ఫిర్యాదుదారులతో మాట్లాడి వారి సమస్యలు స్టేషన్ నందు పరిష్కరిస్తున్న తీరు తెలుసు కున్నారు. స్టేషన్ పరిసరాలు మొత్తం పరిశీలించిన సీపీ స్టేషన్ ఆవరణ మొత్తం ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.

భాగస్వామ్య సదస్సుకు పటిష్ట ఏర్పాట్లు: కలెక్టర్

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర - 2047 లక్ష్యాల సాధనలో భాగంగా నవంబర్ 14, 15వ తేదీల్లో విశాఖపట్టణం వేదికగా జరిగే ప్రపంచ స్థాయి భాగస్వామ్య సదస్సు విజయవంతమయ్యేలా పెద్దయెత్తున ఏర్పాట్లు చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించతలపెట్టిన ఈ కార్యక్రమానికి దేశ, విదేశాల నుంచి మూడు వేల మంది అతిథులు విచ్చేస్తున్నారని, అంబాసిడర్లు, కాన్సులేటర్లు, కేంద్ర, రాష్ట్ర మంత్రులు, రాజకీయ, వ్యాపార రంగ ప్రముఖులు అందులో ఉంటారని పేర్కొన్నారు. కావున అధికారులంతా సమన్వయం వహించి, అంకితభావంతో పని చేయాలని, ఇప్పటి నుంచే పనిలో నిమగ్నమవ్వాలని నిర్దేశించారు. ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో సదస్సు జరుగుతుందని, ఇప్పటి నుంచే అధికారులు వేదిక వద్దకు వెళ్లి చేయాల్సిన పనులపై అవగాహన పెంచుకోవాలని, సీఐఐ అధికారులతో సమ్వయం చేసుకొని ముందుకు సాగాలని సూచించారు. జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, ఇతర అధికారులతో కలిసి శుక్రవారం ఉదయం కలెక్టరేట్ మీటింగు హాలులో సన్నాహక సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించిన ఆయన పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. దేశ, విదేశాల నుంచి వచ్చే అతిథులు హ్యాపీగా ఫీల్ అవ్వాలని, ఆ దిశగా ప్రోటోకాల్ వ్యవహారాలు ఉండాలని సమావేశంలో భాగంగా కలెక్టర్ పేర్కొన్నారు.

సదస్సు రెండు రోజుల పాటు జరుగనున్న నేపథ్యంలో వచ్చిన అతిథులు, పర్యాటక ప్రాంతాలను, స్థానిక ఆలయాలను సందర్శించే అవకాశం ఉందని, కావున నగర సుందరీకరణ, పర్యాటక ప్రాంతాలు, ఆలయాల వద్ద ఆతిథ్య కార్యక్రమాలకు పక్కా ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమ నిర్వహణలో భాగంగా జిల్లా జాయింట్ కలెక్టర్ నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని, కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఉంటుందని, అక్కడ నుంచే అన్ని రకాల సహాయ, సహకారాలు అందుతాయని అధికారులకు చెప్పారు.

ఆంజనేయులుకు పదవీ విరమణ సత్కారం

విశాలాంధ్ర - మల్కాపురం: షిప్ యార్డ్ కాలనీ పంపు హౌస్‌లో విధులు నిర్వహించిన ఆంజనేయులు శుక్రవారం పదవి విరమణ చేశారు. ఈయనను సీనియర్ మేనేజర్ పి అనిల్ కుమార్, డిప్యూటీ మేనేజర్ ఎస్ అనిల్ కుమార్ యాదవ్ కాలనీ హౌస్ వద్ద జరిగిన సన్మాన కార్యక్రమంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పంపు హౌస్, కాలనీ ఎలక్ట్రికల్, కాలనీ సివిల్ మెయిన్టెనెన్స్ కార్మికులు సుమన్, మురళి, కమల్ నాయుడు, రెడ్డి, ఫరీద్, రామకృష్ణ, టి ఎన్ టి యు సి నాయకులు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సర్దార్ పటేల్ సేవలు ఎనలేనివి

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: భారతదేశపు ఉక్కు మనిషి, సమైక్య భారత్ నిర్మాత సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని, జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం "జాతీయ ఏక్తా దివస్" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బంది చేత ఏక్తా ప్రతిజ్ఞ చేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి పి. నారాయణమూర్తి మాట్లాడుతూ, సర్దార్ పటేల్ దేశానికి అందించిన సేవలను కొనియాడారు. స్వాతంత్ర్యం తరువాత 565 పైగా స్వదేశీ సంస్థానాలను సామ, దాన, భేద, దండోపాయాలను ఉపయోగించి భారత యూనియన్ లో విలీనం చేయడంలో ఆయన చూపిన పట్టుదల, దార్శనికత అసామాన్యం అని అన్నారు.

డిప్యూటీ ముఖ్య కార్యనిర్వహణాధికారి కె. రాజ్కుమార్ మాట్లాడుతూ, దేశ పాలనా వ్యవస్థకు వెన్నెముకగా నిలిచే అఖిల భారత సర్వీసులను ఏర్పాటు చేయడంలో సర్దార్ పటేల్ కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. అందుకే ఆయన్ను ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్కు పితామహుడు"గా గౌరవిస్తామని తెలిపారు.ఏపిపిఆర్ఎంఈఏ అధ్యక్షుడు సతీబాబు ప్రసంగిస్తూ, "ఈ రోజు సర్దార్ పటేల్ ని స్మరించుకుంటూ, ఆయన ఆశయాలను మనసా, వాచా, కర్మణా పాటిస్తామని ప్రతిజ్ఞ చేద్దాం. మనమంతా కుల, మత, ప్రాంతీయ భేదాలను విస్మరించి, 'భారతదేశం ఒక్కటే, మనమంతా ఒక్కటే' అనే ఏకతా భావనతో ముందుకు సాగాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపిఎన్జిఓ జాయింట్ సెక్రటరీ ఎ.మన్మోహన్ పరిపాలనాధికారి డి.మంజువాణి, పి.వి.వి.ఎస్. మూర్తి, యం.నర్సింహమూర్తి, అమ్మాజీ, రాజేశ్వరి, జిల్లా ప్రజా పరిషత్ అధికారులు, సిబ్బంది పెద్ద పాల్గొన్నారు.

ఆనందపురం: సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 జయంతి వేడుకలను ఆనందపురం మండలం పందలపాక ఐటిబిపి వద్ద హరిసింగ్ కమాండెంట్ 56 వ బెటాలియన్ విశాఖపట్నం వారి ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం వీరంతా కలిసి రన్ఫర్ యూనిటీ కార్యక్రమంలో పాల్గొన్నారు. వేడుకలను ఉద్దేశించి బెటాలియన్ డిప్యూటీ కమాండెంట్ శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ భారతదేశ ప్రతీ పౌరుడుకి వల్లభాయ్ పటేల్ అంటే స్వాతంత్ర్య సమర యోధుడుగా తెలుసు కానీ,ఆయన స్వాతంత్ర్యానంతరం సంస్థానాలు భారతదేశంలో విలీనం చేయడానికి గట్టిగా కృషిచేసి ఆ విషయంలో సఫలీకృతుడైన ప్రముఖుడిగా మంచి పేరు పొందారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బంక శ్రీను, పి.రాంబాబు, యమ్ నారాయణ రావు, యమ్ సురెష్, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మల్కాపురం: భారతరత్న సర్దార్ వల్లభాయ్ పటేల్ కలలుగన్న భారతావని ఐక్యతా భావన తోటే సాధ్యమని జాతీయ సేవా పథకం జిల్లా నోడల్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి అన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో నిర్వహించిన సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సమావేశాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడారు. భారతదేశపు మొట్టమొదటి ఉప ప్రధానిగా మరియు హోం మంత్రిగా ఆయన చూపిన నాయకత్వం గర్వించదగినదని అన్నారు. 562 స్వదేశీ సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసి, అఖండ భారతావనిని సృష్టించడంలో ఆయన పాత్ర మరువలేనిదని అన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రాం అధికారి వై.అనసూయ దేవి మాట్లాడుతూ క్రమశిక్షణలో, నాయకత్వంలో, కార్యశీలతలో సర్దార్ వల్లభాయ్ పటేల్ యువతకు ఆదర్శమని అన్నారు. అనంతరం జాతి నిర్మాణం లో సర్దార్ పటేల్ పాత్ర పై వ్యాసరచన, క్విజ్ పోటీలను నిర్వహించి, విజేతలకు బహుమతులను అందజేశారు. అంతా ఏకతా ప్రతిజ్ఞను చేశారు. కార్యక్రమ నిర్వహకులను, జాతీయ సేవా పథక వాలంటీర్లను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ ప్రేమకుమారి అభినందించారు.

ఇందిరాగాంధీకి ఘన నివాళులర్పించిన షేక్ షఫీ

విశాలాంధ్ర - పెందుర్తి: మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ షఫీ ఉల్లా ఘన నివాళులర్పించారు. శుక్రవారం ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన షఫి, ఆమె దేశానికి అందించే సేవలను ప్రస్తుతించారు ఇందిరా గాంధీ పాలనా కాలం దేశానికి స్వర్ణ యుగమని ప్రపంచ దేశాలలో భారత్‌కు గొప్ప పేరు ప్రఖ్యాతులు సంపాదించి పెట్టారని షఫీ కొనియాడారు. సంస్కరణలు అమలు చేసి దేశంలో బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ఇందిరాగాంధీ ఎంతో సేవ చేశారని వెల్లడించారు. ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన ఇందిరాగాంధీ దేశ ప్రజల హృదయాలలో శాశ్వతంగా నిలిచిపోయారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇన్ని ఇందిరాగాంధీ అడుగుజాడల్లోనే ఎల్లప్పుడూ నడుస్తోందని స్పష్టం చేశారు. 1984 అక్టోబర్ 31న అంగ్రక్షకుల తూటాలకు ఇందిరాగాంధీ బలి అయ్యారని ఆవేదన వెలిబుచ్చారు.

తుఫాన్ ప్రభావిత బాధితులకు సరుకులు పంపిణీ

విశాలాంధ్ర - వన్ టౌన్ : తుఫాన్ ప్రభావంతో పునరావాస కేంద్రంలో ఉన్న ప్రజలకు నిత్యా వసర వస్తువులను తక్షణ ఆర్థిక సహాయం కింద నగదును దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ టర్నెల్ చౌల్ట్రీ వద్ద గల ఎమ్మార్వో కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం తుఫాను ప్రభావం అధికంగా లేకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నేతల సమన్వయంతో తుఫాను సమర్థవంతంగా ఎదుర్కొన్నామని తెలియజేశారు. ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ , ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఇతర ఉన్నతాధికారులు సమర్థవంతంగా పనిచేసారని, తుఫాను నుంచి ప్రజలను రక్షించారని తెలిపారు . నష్టపోయిన ప్రతి కుటుంబానికి ప్రణాళిక బద్ధంగా సహాయ సహకారాలు అందించిన ఘనత కూటమి ప్రభుత్వానిదని ఈ సందర్భంగా తెలిపారు. తుఫాను ప్రభావానికి గురైన మత్స్యకారులకు 50 కేజీల బియ్యంతో పాటు ఆరు రకాల ఆరు రకాల నిత్యావసర వస్తువులు పంపిణీ కార్యక్రమం చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ఎమ్మార్వో లచ్చన్న పాత్రుడు కూటమి నేతలు శివప్రసాద్ రెడ్డి , మాసిపోక రాజు ,జి కే ,శివ గణేష్ , రాజేశ్వరి , ఇతర అధికారులు పాల్గొన్నారు.

జీవీఎంసీలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: ప్రభుత్వ ఉద్యోగులు అవినీతి రహితంగా ప్రజాసేవ భావంతో తమ విధులను నిర్వహించాలని అవినీతి నిరోధక శాఖ డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ బి.వి.ఎస్.ఎస్.రమణమూర్తి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన 2025 విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు సందర్భంగా "విజిలెన్స్ - మన ఉమ్మడి బాధ్యత" అనే కార్యక్రమాన్ని జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో జీవీఎంసీ కార్యదర్శి బి.వి.రమణ, డిప్యూటీ కమిషనర్ రెవెన్యూ ఎస్.శ్రీనివాసరావు కలిసి జీవీఎంసీ అధికారులు, ఉద్యోగులకు, సచివాలయ వార్డు కార్యదర్శులకు అవినీతి నిర్మూలనపై అవగాహనను కల్పించారు. ఈ సందర్భంగా అవినీతి నిరోధక శాఖ డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ జీవీఎంసీ అధికారులు, ఉద్యోగులందరితో అవినీతి రహితంగా ఉద్యోగాలను నిర్వహిస్తామనే ప్రతిజ్ఞను చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి పురస్కరించుకొని 2025 అక్టోబర్ 27 నుండి సెప్టెంబర్ 22 వరకు అవినీతి నిరోధక శాఖ ఆధ్వర్యంలో 2025 విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు సందర్భంగా" విజిలెన్స్ - మన ఉమ్మడి బాధ్యత " అనే నినాదంతో చేపట్టిన

ఈ కార్యక్రమంలో జీవీఎంసీ అధికారులు ,ఉద్యోగులు, సచివాలయ వార్డు కార్యదర్శులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ప్రజలు ప్రభుత్వ సేవలకు ఉద్యోగుల వద్దకు వచ్చినప్పుడు అవినీతి రహితంగా సేవలందించాలని, లంచం అడిగితే ప్రజలు సిద్ధమై తప్పకుండా ఏసీబీ ఫోన్ నెంబర్ 1064 కు ఫోన్ చేస్తారని, ఆపై లంచం తీసుకుంటూ ప్రభుత్వ ఉద్యోగులు పట్టు పడడం ఖాయమని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ జోనల్ కమిషనర్లు మల్లయ్య నాయుడు ,బి .రాము, కె.కనకమహాలక్ష్మి, బి.ఆర్. ఎస్.శేషాద్రి, అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఎ .అప్పల నాయుడు, స్పోర్ట్స్ డైరెక్టర్ అప్పలరాజు, అధికారులు, ఉద్యోగులు, సచివాలయాల వార్డు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

తాబేలులా అప్పన్న ఆలయ అభివృద్ధి



విశాలాంధ్ర-గోపాలపట్నం: దేవస్థాన దస్త్రాలు(రికార్డుల) ఆధారంగా సింహగిరి పై సర్వే నెంబర్ అడవివరానికి చెందిన 275లో మైక్రోవేవ్ స్టేషన్ రిపీటర్‌కు 32.41 ఎకరాలు, సీతమ్మదారలో సాంఘిక సంక్షేమ శాఖ వారికి 1978 లో పేదల ఇళ్ల నిర్మాణం నిమిత్తం 3.31 ఎకరాలు, ఇదే ఏడాది ప్రజారోగ్య వాటర్ వర్క్స్ కార్యాలయం, వాటర్ ట్యాంక్ నిర్మాణం నిమిత్తం 3.15 ఎకరాలు (ఇంత వరకు దేవస్థానం కు ఒక్క పైసా చెల్లించ లేదు), కేంద్ర ప్రభుత్వానికి చెందిన ఎస్.ఎస్.టి.ఎల్ సంస్థకు 1972లో సర్వే నెంబర్ 275 లో 37.75 ఎకరాలు ఇప్పటి వరకు కోర్టులో సమస్య నలుగుతూనే ఉంది. 1978 లో అడవివరం సర్వే నెంబర్ 275కు చెందిన వేపగుంట లో ఎస్సి కాలని నిర్మాణానికి 1.6 ఎకరాలు, 1982 లో సింహాచలం కొండపై కేంద్ర ప్రభుత్వ సంస్థ టి.వి టవర్ ఏర్పాటు చేయటానికి 2.91 ఎకరాలు, ఇదే సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ మహాత్మ జ్యోతిరావు పూలే వెనుక బడిన సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలకు 45.32 ఎకరాలు, సర్వే నెంబర్ 275లో వెంకోజీపాలెం , హనుమంతువాక జాతీయ రహదారి విస్తారణకు 1.15 ఎకరాలు, వేపగుంట సర్వే నెంబర్ 133 లో ప్రహల్లదపురం లో సాంఘిక సంక్షేమ శాఖ పేదల ఇళ్ల నిర్మాణం కోసం 6 ఎకరాలు, 1982 లో వేపగుంట గ్రామానికి చెందిన పలు సర్వే నెంబర్ లలో జి. ఓ ఏం ఎస్ నెంబర్ 237 తో ఉడాకు కేటాయించటం జరిగింది. వేపగుం సర్వే నెంబర్ 73 లో 1986 లో అగ్ని ప్రమాద బాధితుల ఇళ్ల నిర్మాణం నిమిత్తం 6 ఎకరాలు, 1990లో వేపగుంట సర్వే నెంబర్ 197, 198లలో ఏ.పీ.ఎస్.ఆర్టిసి కి 5.3 ఎకరాలు, ఈ ఏడాది డేటా సెంటర్ కు 100 ఎకరాలు కేటాయించి కేంద్ర, ప్రభుత్వ సంస్థ లకు చెందిన దేవస్థానం భూములకు సంబంధించి మూడు కేసులు కొనసాగుతూనే ఉన్నాయి. నిత్యం ఏదో మూల ఆక్రమణలు జరుగుతూనే ఉన్నాయి. కోర్టు కేసులు పెరుగుతూనే ఉన్నాయి. అప్పన్న దేవస్థానం కోర్టు ఖర్చులే తప్ప పైసా ఆదాయం కనిపించలేదు. ప్రభుత్వాలు మారు తున్నా పరిష్కార మార్గం చూపటం లేదు. సింహాచలం భూ సమస్యకు పరిష్కారం ఎప్పుడనీ, ప్రభుత్వాలు మారిన, దశాబ్దాలు గడుస్తున్న, కూర్మ అవతారం లా కొనసాగుతున్న అప్పన్న భూములను ఇప్పుడు అప్పనంగా కార్పొరేట్ సంస్థలకు డేటా సెంటర్లు పేరిట కట్టబెడతారా అంటూ ఈ ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అందు చేతనే ఆలయ అభివృద్ధి తాబేలు (కూర్మావతారం) లా కొనసాగుతూ ఉంది. అందుకే నెమే పేదల దేవుడు అప్పన్న స్వామి అని భక్తులు, స్థానికులు , భూ బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

యుపిఎస్సి పరీక్షలకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: జిల్లాలో నవంబర్ 2వ తేదీన జరగబోయే యుపిఎస్సి (యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్) పరీక్షల నిర్వహణకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను జిల్లా జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్ ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జాయింట్ కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నవంబర్ 2వ తేదీన జిల్లాలో నిర్వహించబోయే యుపిఎస్సి పరీక్షల నిర్వహణకు సంబంధించి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ మొత్తం 3268 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నట్లు తెలిపారు. 7 సెంటర్లలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, జనరల్ ఆటిట్యూడ్ టెస్ట్ పరీక్ష ఉదయం 9:30 గంటల నుంచి 11:30 గంటల వరకు, ఆయుర్వేద టెస్ట్ మధ్యాహ్నం 2.00 గంటల నుంచి 4.00 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఆయా సెంటర్లకు ముందుగా

చేరుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాలలో అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా విద్యుత్, మెడికల్, జీవీఎంసీ, పోలీసు శాఖలు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేయాలన్నారు. ముగ్గురు రూట్ అధికారులను, 7 సెంటర్లకు ఏడుగురు తనిఖీ అధికారులను నియమించినట్లు తెలిపారు.

జివిఎంసి టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్‌కు 22 వినతులు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్‌లో 22 వినతులు వచ్చాయని జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకరరావు తెలిపారు. శుక్రవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో సిపిలు, డీసీపీలు, ఏసీపీలతో కలిసి ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమానికి సంబంధించి 22 వినతులు స్వీకరించడం జరిగినదని, అందులో ముఖ్యంగా 1వ జోన్ కు 01, 2వ జోన్ కు 02, 3వ జోన్ కు 06, 5వ జోన్ కు 06, 6వ జోన్ కు 01, 8వ జోన్ కు 06 వినతులు వచ్చాయని తెలిపారు. స్వీకరించిన వినతులను /ఫిర్యాదులను నిర్ణీత సమయంలో టౌన్ ప్లానింగు అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలని ఆదేశించారు.

ఘనంగా ఇందిరా గాంధీ వర్ధంతి

విశాలాంధ్ర - పెదగంట్యాడ: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధాన మంత్రి ఉక్కు మహిళ ఇందిరా గాంధీ వర్ధంతి కార్యక్రమం ఏపీసీసీ అధికార ప్రతినిధి, ఏపీ తెలంగాణ స్టేట్ ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ జెర్రిపోతుల ముత్యాలు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ముందుగా ఇందిరా గాంధీ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ముత్యాలు మాట్లాడుతూ ఇందిరా గాంధీ దేశ ప్రధాన మంత్రిగా అనేక సాహసోపే తమైన నిర్ణయాలు తీసుకొని దేశ అభివృద్ధికి ఎనలేని సేవ చేసారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయుకులు ఎం.ఎస్.వర్మ, కోరాడ చిన్నారావు, అప్పలనరసయ్య, అనకాపల్లి వీరుబాబు, కట్టా అప్పారావు, రాజు, ఆనంద్ పాల్గొన్నారు.

రామాలయ పునర్నిర్మాణానికి అడ్డుపడుతున్న మాజీ సైనిక ఉద్యోగి

విశాలాంధ్ర - పద్మనాభం: పద్మనాభం మండలం రౌతులపాలెం గ్రామంలో సుమారు 70 ఏళ్ల కిందట అప్పటి గ్రామ పెద్దలు, గ్రామస్తులు ఏకమై ఆ గ్రామంలో అద్భుతమైన రామాలయాన్ని నిర్మించడం జరిగింది. అప్పటి పెద్దలు రామాలయానికి ఇరువైపులా ఆలయ అవసరాల నిమిత్తం కొంత ఖాళీ స్థలాన్ని కేటాయించడం జరిగింది. అయితే ప్రస్తుతం ఆలయం శిథిలావస్థకు చేరుకుందని గ్రామస్తులంతా ఏకస్తులై గ్రామ పెద్దలు ప్రజలు సమక్షంలో ఏడాది కిందట రామాలయం పునర్నిర్మాణం చేయాలని నిర్ణయం తీసుకొని ఈ ఏడాదిలో రామాలయ నిర్మాణం మొదలుపెట్టడానికి మరల గ్రామస్తులంతా ఏకమై తీర్మానం చేయడం జరిగినది. అయితే గత కొన్ని రామాలయం చుట్టూ ఉన్న రామాలయం కు నిర్ణయించిన ఖాళీ స్థలంలో కొందరు వ్యక్తులు తాత్కాలికంగా పాకలు వేసుకుని చిన్న బడ్డీలు కొందరు పెట్టుకుని వారి జీవనం సాగిస్తూ ఉన్నారు. వీరికి రామాలయం పునర్నిర్మాణం మొదలుపెట్టినప్పుడు మీ పాకలను తీసివేయాల్సి ఉంటుందని గ్రామ పెద్దలు గ్రామస్తులు తెలియజేశారు. శిథిలావస్థలో ఉన్న రామాలయాన్ని తొలగిస్తున్నప్పుడు చుట్టుపక్కల వేసిన పాకలందరూ తీసివేయడం జరిగింది. కానీ మాజీ సైనిక ఉద్యోగి మోపాడ ఆదినారాయణ మరియు అతని అన్నదమ్ముల కుటుంబ సభ్యులు చిన్న పందిరిపాక వెయ్యగా దాన్ని కూడా తొలగించాలని గ్రామ పెద్దలు చెప్పగా మొదట అందరితోపాటు తొలగిస్తానని చెప్పి అనంతరం తొలగించనని గ్రామస్తులతో గొడవకు దిగడం జరిగినది. కానీ గ్రామస్తులను వివరాలు అడగగా మాజీ సైనిక ఉద్యోగి మరియు అతని అన్నదమ్ములకు నివాసాలు ఉన్నాయని అప్పటి పెద్దలు చెప్పిన విధంగా నడుచుకుంటానని చెప్పి ప్రస్తుతం ఆలయ నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని తన సొంత స్థలం గా చెప్పుకొని ఆలయ పునః నిర్మాణానికి అడ్డుపడుతున్నాడని వారు అంటున్నారు. సదురు ఈ స్థలం గ్రామస్తులు రామాలయం కు కేటాయించిందని గ్రామస్తులు చెబుతున్నప్పటికీ, ఈ స్థలంపై తనకు ఎటువంటి పత్రాలు లేకపోయినా కేవలం కొన్నేళ్లు చిన్న పందిరిపాక గడ్డి దెబ్బ పెట్టినందుకు అది నా సొంతం అన్నట్లు మాజీ సైనికు ఉద్యోగి, అతని అన్నదమ్ములు దురుసు ప్రవర్తన బాగోలేదని, ఏమి మాట్లాడినా నేను మాజీ సైనిక ఉద్యోగిని దేశభక్తుడ్ని అంటున్నాడు కానీ సొంత గ్రామంపై తనకు ఎటువంటి భక్తి లేదని వారు అంటున్నారు. ఈ విషయమై మాజీ సైనిక ఉద్యోగి ఆదినారాయణ, కుటుంబ సభ్యులు పోలీస్ వారికి ఫిర్యాదు చేయగా వారు శుక్రవారం విచారణ నిమిత్తం సంఘటన స్థలానికి చేరుకోగా స్థానిక గ్రామస్తులతో వారు మాట్లాడుతున్న సందర్భంలో పోలీసు వారిపై దురుసుగా ప్రవర్తించడం జరిగింది. ఏది ఏమైనప్పటికీ గ్రామ ప్రజలు గ్రామస్తులు గతంలో నిర్ణయించిన ప్రకారం రామాలయానికి కేటాయించిన భూమిని రామాలయానికి ఇవ్వాలని స్థానిక గ్రామస్తులు పోలీసు వారిని కోరారు.

జామియా మసీదును సందర్శించిన వంశీకృష్ణ

విశాలాంధ్ర - వన్‌టౌన్: జామియా మసీద్ పునర్నిర్మాణానికి పూర్తి సహాయ సహకారాలు అందించిన దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్‌కి మసీదు పెద్దలు, యువత ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ ఇచ్చిన హామీ ప్రకారం మసీదు నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలియజేశారు. నిర్మాణానికి సహాయ సహకారాలు అందించిన వక్ఫ్ బోర్డుకి, మసీదు కమిటీకి ధన్యవాదాలు తెలియజేశారు. తాను మాటమీద నిలబడే మనిషినీ అని, ఇచ్చిన హామీని నెరవేర్చడం తన బాధ్యతగా స్వీకరిస్తారని మరొకసారి తెలియజేశారు. విశాలమైన ప్రాంతంలో సుందరమైన మసీదు నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వక్ బోర్డ్ ఇన్స్పెక్టర్ అహ్మద్, మసీద్ అధ్యక్షులు అక్బర్ బాషా , పెద్దలు షరీఫ్, రహమతుల్లా, షకీల్, సలీం, స్థానిక వార్డు కార్పొరేటర్ మాసిపోగుమేరీ జాన్స్ రాజు, నియోజవర్గ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ శివప్రసాద్‌రెడ్డి, సీనియర్ నాయకులు జీకే, జనసేన యువజన విభాగం నేత శివ గణేష్ పాల్గొన్నారు.

ఘనంగా అల్వార్ దాస్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - పీఎం పాలెం : దివంగత మాజీ మంత్రి సుంకరి ఆళ్వార్ దాస్ 95 జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఏఈసి క్యాంపస్ మధురవాడలో శ్రీనివాస ఇన్స్టిట్యూట్ ఆఫ్ మానేజ్మెంట్ స్టడీస్, సెంటర్ ఫర్ మానేజ్మెంట్ బిజినెస్ స్కూల్, న్యాయ విద్య పరిషద్ లా కళాశాల విద్యార్థులు, అధ్యాపకలు, అధ్యాపకేతరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రీడ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ డాక్టర్ సుంకరి రవీంద్ర, శ్రీ ఆళ్వార్ దాస్ విద్య సంస్థలను స్థాపించి విశాఖపట్నంలో విద్య అందరికి అందుబాటులో ఉండాలి అని మంచి నిర్ణయంతో నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో సిమ్స్ కాలేజీ డైరెక్టర్ డాక్టర్ సాయి ప్రశాంత్, ప్రిన్సిపాల్ డాక్టర్ యూ లారెన్స్, సి ఎం టీ బిజినెస్ స్కూల్ డైరెక్టర్ డాక్టర్ అర్చన, లా కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ అలక్ చంద్రుడు, విద్యార్థులు పాల్గొన్నారు.

టీసీటీ అంతర్జాతీయ సదస్సుకు అపోలో వైద్యులు డాక్టర్ బారువా, డాక్టర్ పాణిగ్రాహి

విశాలాంధ్ర - విశాఖపట్నం: విశాఖపట్నంలోని హెల్త్ సిటీ అపోలో హాస్పిటల్స్‌లో సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ మరియు క్యాథ్ ల్యాబ్ డైరెక్టర్ డాక్టర్ డి కె బారువా, సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్, డాక్టర్ ఎన్ కె పాణిగ్రాహి ఇటీవల ముగిసిన ట్రాన్స్‌కాథెటర్ కార్డియోవాస్కులర్ థెరప్యూటిక్స్ (టీ సీ టీ), 2025లో అంతర్జాతీయ అధ్యాపకులుగా ఆహ్వానించబడ్డారు. ఇటీవల అమెరికా, శాన్ఫ్రాన్సిస్కోలో జరిగిన ట్రాన్స్‌కాథెటర్ కార్డియోవాస్కులర్ థెరప్యూటిక్స్ 2025లో అంతర్జాతీయ అధ్యాపకుడిగా ఆహ్వానించబడ్డారు. డయాబెటిస్, రక్తపోటు, మూత్రపిండాల వ్యాధి పెరుగుతున్న ప్రాబల్యం మరియు బెలూన్ యాంజియోప్లాస్టీ ద్వారా సీసీఏడీ చికిత్సలో ఎక్కువ మంది వృద్ధ రోగులను చేర్చడం వల్ల కాల్షియం నిక్షేపాలతో కూడిన సంక్లిష్ట కరోనరీ ఆర్టరీ వ్యాధి రోజువారీ ఆచరణలో పెరుగుతోందని వివరించారు. సంక్లిష్ట కరోనరీ ఆర్టరీ వ్యాధి చికిత్సలో అపారమైన అనుభవం ఉన్న డాక్టర్ డి కె బారువ, ఈ రంగంలో మార్గదర్శక రచనలు, ప్రచురణలతో, ఇంటర్వెన్షనల్ కార్డియాలజీ యొక్క ఈ గ్లోబల్ ఫోరమ్‌లో "అల్ట్రా-హై-ప్రెజర్ బెలూన్ చికిత్సలో యుటిలిటీ ఆఫ్ అల్ట్రా-హై-ప్రెజర్ బెలూన్" అనే వారి అనుభవాన్ని మరియు అధ్యయన ఫలితాన్ని తెలియచేసారు.



"ఎవ్రీడే యమ్మీ విత్ హెరిటేజ్ పనీర్" ప్రచారాన్ని ప్రారంభించిన హెరిటేజ్ ఫుడ్స్

విశాలాంధ్ర - విశాఖపట్నం: భారతదేశ అత్యంత మన్నికైన పాల బ్రాండ్లలో ఒకటైన హెరిటేజ్ ఫుడ్స్, "ఎవ్రీడే యమ్మీ విత్ హెరిటేజ్ పనీర్" అనే కొత్త ప్రచారాన్ని ప్రారంభించింది. 2025 అక్టోబర్ నుండి డిసెంబర్ వరకు ఆంధ్రప్రదేశ్ లోని ముఖ్య పట్టణాలు, హైదరాబాద్, బెంగళూరులలో నిర్వహించ బడే ఈ కార్యక్రమం పనీర్‌ను పోషకాహారం, రుచి రెండింటినీ పెంచేలా రోజువారీగా ఇంట్లో వండే వంట కాలలో, రోజువారీ వాడే పదార్థంగా చేయడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రత్యేక సందర్భాలలో మాత్రమే పనీర్ తినాలనే ఆలోచనను తొలగిస్తూ, పనీర్ ను రోజువారీ వంటకాల్లో ప్రధాన పదార్థంగా మార్చడమే ఈ ప్రచార కార్యక్రమ లక్ష్యం. ఈ సందేశాన్ని ఆచరణలో పెట్టడానికి, హెరిటేజ్ ఫుడ్స్, అమ్మ చేతి వంట వంట ఛానల్ ద్వారా బాగా ప్రసిద్ధి చెందిన ప్రముఖ సెలబ్రిటీ ఫుడ్ ఇన్ఫ్లుయెన్సర్ భార్గవితో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఆమె ఈ ప్రచారానికి సారథ్యం వహిస్తారు మరియు ఇంటరాక్టివ్ కుకింగ్ మాస్టర్ క్లాస్‌ను నిర్వహిస్తారు. "ఆయా కుటుంబాలు రోజువారీ వంటలలో సృజనాత్మకంగా ఉపయోగించుకునేలా చేయడం ద్వారా పనీర్‌ను రోజువారీ కుటుంబ భోజనంలో భాగం చేయాలనేదే మా లక్ష్యం" అని హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్ మార్కెటింగ్ వీపీ పునీత్ కుసుంబియా అన్నారు.

విశాలాంధ్ర ‣ విశాఖపట్నం
పేజి : 3
శనివారం 1, నవంబర్ 2025

ఉత్సాహంగా జాతీయ ఐక్యత దినోత్సవ ర్యాలీ

విశాలాంధ్ర - పెందుర్తి : పెందుర్తి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్, సుమారు 50 మంది పోలీస్ సిబ్బందితో పాటు 50 మంది విశాఖ డిఫెన్స్ కాలేజీ విద్యార్థులతో కలిసి, రాష్ట్రీయ ఏకతా దివస్ - 2025" (జాతీయ ఐక్యతా దినోత్సవం) సందర్భంగా "ఆయన సేవా స్ఫూర్తి - దేశ ఐక్యతకు నాంది" అనే నినాదంతో "రన్ ఫర్ యూనిటీ" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ రన్ పెందుర్తి చిన్నముషిడివాడ జంక్షన్ నుండి పెందుర్తి జంక్షన్ వరకు సాగింది. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్ మాట్లాడుతూ "సర్దార్ వల్లభభాయ్ పటేల్ భారత స్వతంత్ర్యం తర్వాత దేశంలోని 562 సంస్థానాలను ఏకం చేసి, దేశ ఐక్యతకు పునాది వేశారన్నారు. తరువాత ఇన్స్పెక్టర్ కె.వి సతీష్ కుమార్ తన సిబ్బందితో కలిసి పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో సర్దార్ వల్లభభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, దేశ ఐక్యతకు ప్రతిజ్ఞ చేశారు. ఆ తరువాత గుర్తుగా పోలీస్ స్టేషన్ పరిధిలో మొక్కలు నాటారు.

కోట్లు మింగేస్తున్న చెత్త సేకరణ లోడర్ల కాంట్రాక్టర్

మీనమేషాలు లెక్కిస్తున్న జీవీఎంసీ అధికారులు

విశాలాంధ్ర బ్యూరో- విశాఖపట్నం: విశాఖలో చెత్త తరలించే వైయస్సార్ కాంగ్రెస్ మద్దతుదారుడైన క్లాప్ వాహనాలు, లోడర్స్ సంస్థ శ్రీ దుర్గా కన్సల్టెన్సీ సర్వీసెస్ అధినేత వెంకటరెడ్డి అక్రమాలు, అవినీతి ,ఉల్లంఘనలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. మహా విశాఖ నగరపాలక సంస్థ పరిధిలో రోజువారి చెత్త వ్యర్థాలను తరలించే క్లాప్ వాహనాలు లోడర్స్ కాంట్రాక్టర్ అయినా శ్రీ దుర్గా కన్సల్టెన్సీ సర్వీసెస్ సంస్థ యజమాని వెంకటరెడ్డి పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలు నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడుతున్నారని జనసేన కార్పొరేటర్ ఫిర్యాదు చేశారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సతీమణి అయిన వైయస్ భారతి పేరు చెప్పి వైసిపి హయాంలో జీవీఎంసీలోకి వచ్చిన ఈ సంస్థ యజమాని వెంకటరెడ్డి కొందరు జీవీఎంసీ అధికారులతో కుమ్మక్కై జీవీఎంసీకి కోట్ల రూపాయల్లో పంగనామం పెడుతున్నారని ఆయన శుక్రవారం జీవీఎంసీ మేయర్, కమిషనర్లకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. నిబంధనల మేరకు కాంట్రాక్టు ఒప్పందం మేరకు ఉద్యోగులను వాహనాలను సమకూర్చకుండా సమకూర్చినట్లు తప్పుడు క్లైములతో ప్రతినెల జీవీఎంసీ నుంచి 69 లక్షలు బిల్లులు అక్రమంగా తీసుకుంటున్నారని ఆరోపించారు . నగరపాలక సంస్థకే చెందిన కాంట్రాక్ట్ కార్మికులతో అక్రమంగా నిబంధనలకు విరుద్ధంగా పని చేయించుకుంటూ తమ సంస్థ సిబ్బంది ఆ పనిచేసినట్లు లక్షల్లో డబ్బులు వసూలు చేస్తున్నారని, ప్రతి జోన్ లోను ప్రతి వార్డు లోనూ కాంట్రాక్ట్ లో పేర్కొన్న విధంగా క్లాప్ వాహనాలు కూడా తిరగటం లేదని, కాంట్రాక్టర్ ఆ మేరకు వాహనాలను కూడా సమకూర్చటం లేదని పేర్కొన్నారు . కొందరు జీవీఎంసీ అధికారులు ఈ కాంట్రాక్టర్తో కొమ్మక్కై ప్రతినెలా జీవీఎంసీ కి కోట్ల రూపాయల బిల్లులు పెడుతున్నారని, నిజానికి నిబంధన మేరకు లోడర్స్ విధులకు హాజరై పని చేసినట్లు వార్డుల్లో శానిటరీ ఇన్స్పెక్టర్ ఆపైన సహాయ మెడికల్ అధికారి, చీఫ్ మెడికల్ అధికారి, జోనల్ కమిషనర్లు ధ్రువీకరించి సంతకాలు చేయాలని ఫిర్యాదు లో పేర్కొన్నారు. కాంట్రాక్టర్ పేర్కొన్న లోడర్స్ సగం మంది కూడా లేనప్పటికీ ఉన్నట్లు వీరంతా తప్పుడు సంతకాలు చేసి జీవీఎంసీ కి తీరని ద్రోహం చేస్తున్నారని, ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి కాంట్రాక్టర్ పైన కాంట్రాక్టర్ అవినీతికి సంపూర్ణ సహాయ సహకారాలు అందజేస్తున్న ప్రజారోగ్య శాఖ ఉన్నత అధికారులు పైన చర్యలు తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. కాంట్రాక్టర్ లోడర్లు కు ఈ.ఎస్ .ఐ, పి.ఎఫ్ ల తో పాటు సకాలంలో జీతాలు ఇవ్వటం లేదు. సదర్ కాంట్రాక్టర్ తన వద్ద పనిచేసే లోడర్స్ ఇతర ఉద్యోగులకు నిబంధనల మేరకు ఈఎస్ఐ పిఎఫ్ వంటివి కూడా చెల్లించడం లేదు దీనిపై నిబంధనల మేరకు క్రిమినల్ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు . ఈ వ్యవహారం పై సమగ్ర దర్యాప్తు జరిపి చర్యలు తీసుకోవాలని, జీవీఎంసీ కాంట్రాక్టర్కు ప్రతినెల 13వ తేదీన బిల్లు చెల్లిస్తున్నప్పటికీ ఆయన వద్ద పనిచేసే కార్మికులకు మూడు నాలుగు నెలలు జీతం బకాయిలు ఉంచుతున్నారని ఆరోపించారు. దీనిపైన విచారణ జరపాలని నగరంలోని పలు వార్డుల్లో చెత్త నిర్వహణ సరిగా లేదంటూ పెద్ద ఎత్తున జీవీఎంసీ కి వస్తున్న ఫిర్యాదులకు కూడా ఈ కాంట్రాక్టరే కారణమైనందున తక్షణమే విచారణ జరిపి ఈ కాంట్రాక్టర్ను బ్లాక్ లిస్టులో పెట్టాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.

సదర్ కాంట్రాక్టర్ కేవలం ఈ పనికే పరిమితం కాకుండా బినామీ సంస్థల పేరిట భీమిలి లో సైంటిఫిక్ ల్యాండ్ ఫిల్లింగ్ కాంట్రాక్ట్ పేరిట కోట్ల రూపాయలు పనులేమి చేయకుండానే కొట్టే శారని ఆరోపణలు ఉన్నాయని పేర్కొన్నారు . తాజాగా వన్ టౌన్ పూర్ణ మార్కెట్ ,జగదాంబ జంక్షన్ ప్రాంతంలో డ్రైనేజీ టెండర్లు వేసి పనులు పూర్తి చేయకుండానే బిల్లులు చేయించుకున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయని తెలిపారు . జీవీఎంసీలో వైసీపీ పాలనా కాలంలో ఇటువంటి అక్రమాలు అవినీతి పెద్ద ఎత్తున జరిగాయని, వాటిని సరిదిద్దేందుకు లోడర్స్ కాంట్రాక్టు రద్దు చేయాలని జీవీఎంసీ గతఏడాది డిసెంబర్ నెల లో కౌన్సిల్ తీర్మానాన్ని కూడా ఆమోదించిందని, అయినప్పటికీ జీవీఎంసీ లోని కొందరు అవినీతిపరులైన అధికారులు వైసీపీ కాలం నాటి అవినీతి కాంట్రాక్టర్లను సంరక్షిస్తూ వెనకేసుకు వస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారి పైన విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు.

అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటును వ్యతిరేకించాలి

విశాలాంధ్ర - పెదగంట్యాడ: అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మాణ వ్యతిరేక ఐక్య ఉద్యమ కమిటీ ఆధ్వర్యములో 75వ వార్డు నీలాపు వీధిలో అంబుజా గంగవరం గ్రైండింగ్ యూనిట్ జనావాసాలకు చేరువలో ఏర్పడితే జరిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. మొన్న జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజలు చూపిన నిరసన సెగ ప్రభుత్వానికి తెలియ చేసి ఆ ప్రాజెక్ట్ అనుమతులు రద్దు చేసేలా ప్రయత్నిస్తున్న గాజువాక నియోజక వర్గ శాసన సభ్యులు శ్రీ పల్లా శ్రీనివాసరావుకి కృతజ్ఞతలు తెలియజేస్తూనే అధికారిక ప్రకటన వెలువడేదాకా ప్రజలను చైతన్య పరిచే కార్యక్రమాలు అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మాణ వ్యతిరేక ఐక్య ఉద్యమ కమిటీ జేఏసి నిర్వహిస్తుందని చైర్మన్ పులి వెంకట రమణారెడ్డి తెలిపారు. ప్రతి రోజు సాయంత్రం రెండు ,మూడు ప్రభావిత గ్రామాలలో ఈ విషయం గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని, ప్రభుత్వం త్వరగా ఫ్యాక్టరీ ఏర్పాటు జరగదని అధికారికంగా ప్రకటించి ప్రజల ఆందోళనలు తగ్గించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసి సభ్యులు ధర్మాల కనక రెడ్డి, మొల్లి ఆనంద్,గొందేసి నాగిరెడ్డి, నమ్మి రమణ, గొందేసి వెంకట రెడ్డి, దొడ్డి వెంకట రావు, నీలాపు అప్పన్న రెడ్డి, బొంతు అప్పారావు, బస అప్పల రెడ్డి, ఉరుకుటి వెంకట రావు, నీలాపు పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

సి.ఐ.ఐ భాగస్వామి సదస్సు పనుల పరిశీలన

విశాలాంధ్ర బ్యూరో- విశాఖపట్నం: విశాఖ వేదికగా జరుగనున్న సి.ఐ.ఐ భాగస్వామి సదస్సు కొరకు చేపడుతున్న అభివృద్ధి, సుందరీకరణ పనులను వేగవంతం చేయాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన నవంబర్ నెలలో జరిగే పార్టనర్షిప్ సమ్మిట్ కొరకు చేపడుతున్న నగర సుందరీకరణ పనులను జీవీఎంసీ అధికారులు, ఏపీఐఐసీ , ఆంధ్ర ప్రదేశ్ అర్బన్ గ్రీన్ కార్పొరేషన్ ప్రతినిధులతో కలిసి జాయింట్ ఇన్స్పెక్షన్ చేశారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ ఆంధ్ర యూనివర్సిటీ గ్రౌండ్లో పార్టనర్షిప్ సమ్మిట్ కు వచ్చే అతిథులు, ప్రతినిధులకు ఏర్పాటు చేస్తున్న వాహనాల పార్కింగ్, విఐపి రూముల వద్ద తాగునీరు, టాయిలెట్లు ఏ విధంగా ఏర్పాటు చేయాలన్న దానిపైన, టాయిలెట్లకు చేపట్టవల సిన పరిశుభ్రత చర్యలు , అందుకు కావలసిన నీరు ఏ విధంగా ఏర్పాటు చేయాలన్న దానిపై అధికారులకు సూచనలు చేశారు. ఈ పరిశీలనలో భాగంగా హోటల్ సీ పెరల్ వద్ద ఉన్న ఒక న్యూడిల్స్ షాపు వద్ద వ్యర్థాలు అస్తవ్యస్తంగా అపరిశుభ్రంగా కూడి ఉన్నందున గమనించిన కమిషనర్ ఆయా దుకాణదారుడికి 5 వేల రూపాయలను అపరాధ రుసుమును విధించాలని , అపరాధ రుసుము చెల్లించిన అనంతరం ఇకపై ఎక్కువపై కూడా పరిశుభ్రత పాటించనట్లయితే అక్కడ నుంచి తొలగించాలని ప్రణాళిక అధికారులకు, జోన్ల కమిషనర్ మల్లయ్య నాయుడును, సహాయక వైద్యాధికారి, శానిటరీ ఇన్స్పెక్టర్లను ఆదేశించారు .

టిపిఎస్ విజయ్ కుమార్ సేవలు ఎనలేనివి

పదవి విరమణ టౌన్ ప్లానింగ్కు తీరని లోటే..
పదవి విరమణ సభలో పలువురు అభిప్రాయం

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: టౌన్ ప్లానింగ్ విభాగంలో గాడి విజయ్ కుమార్ అంటే తెలియని వారే ఉండరు. జీవీఎంసీలో టీ పి ఎస్ గా వివిధ జోన్లలో పనిచేస్తూ సమర్థవంతమైన విధులు నిర్వహించి టౌన్ ప్లానింగ్ విభాగంలో ఎనలేని సేవలు చేసిన విజయ్ కుమార్ పదవి విరమణ సందర్భంగా శుక్రవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో ఆ విభాగం చీఫ్ సిటీ ప్లానర్ ఏ ప్రభాకర్‌రావు అధ్యక్షతన జరిగింది. 1987 లో అప్పటి వియంసి గా ఉన్న విశాఖపట్నంలో ట్రేసర్ గా విధుల్లో చేరిన విజయ్ కుమార్ అంచెలంచెలుగా పదోన్నతులు పొందుతూ ప్రస్తుతం టిపిఎస్ గా పదవి విరమణ చేశారు. సాలూరు, బొబ్బిలి, పార్వతీపురం, పిఠాపురం, కాకినాడ, శ్రీకాకుళం వంటి కార్పొరేషన్ ల్లో పనిచేశారు. విశాఖపట్నం మర్రిపాలెం రైల్వే క్వార్టర్స్ లో జన్మించిన విజయ్ కుమార్ తల్లి ఉపాధ్యాయులు, తండ్రి రైల్వే ఉద్యోగి కావడంతో విశాఖలోనే తన బాల్యం, చదువు అంతా సాగింది. విజయ్ కుమార్ భార్య శేషారత్నం, ఆయన కుమార్తెలు భాను శ్రీ, దివ్యశ్రీ తో పాటు కుటుంబ సభ్యులు అంతా ఈ పదవి విరమణ వీడ్కోలు సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా సిసిపి ప్రభాకర్ మాట్లాడుతూ విజయ్ కుమార్ ఏ జోన్ లో పనిచేసిన సమర్థవంతంగా పై అధికారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పనిచేసేవారని, ఆయన పదవి విరమణ తో ఆ జోన్ లో విజయకుమార్ ని లోటు తీవ్రంగా కనిపిస్తుందన్నారు. ప్రజా సంబంధాలు బాగా కలిగి ఎలాంటి సమస్యలనైనా పరిష్కరించడంలో విజయ్ కుమార్ సమర్థవంతుడని కొనియాడారు. సిటీ ప్లానర్ వి మీనా కుమారి మాట్లాడుతూ విజయ్ కుమార్ అంకితభావంతో క్షేత్రస్థాయిలో టౌన్ ప్లానింగ్ విధులు సమర్థవంతంగా నిర్వహించారని, రోడ్లు విస్తరణలో తో పాటు ఎలాంటి ఆక్రమణలు తొలగింపు లు జరిగిన విజయ్ కుమార్ అందరినీ ఒప్పించి సమర్థవంతంగా నిర్వహించారని తెలియజేశారు. టౌన్ ప్లానింగ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు, డిసిపి కె వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విజయ్ కుమార్ తాను కలిసి పని చేసామని , ఉత్తరాంధ్ర మున్సిపాలిటీల్లో పనిచేసిన ఆయన సమర్థతపై అనేకమంది ప్రజాప్రతినిధులు ఇప్పటికీ గుర్తు చేసుకుంటున్నారని తెలియజేశారు. ఎలాంటి చార్జిమెమోలు, మచ్చలు లేకుండా సమర్థవంతంగా పదవీ విరమణ చేయడం పనిచేయడం అభినందనీయమని కొనియాడారు. మరో డిసిపి రామ్మోహన్ రావు మాట్లాడుతూ విజయ్ కుమార్ క్షేత్రస్థాయిలో ప్లాన్ల మంజూరు లో మంచి పరిజ్ఞానంతో దస్త్రాలు రాసేవారని , ఎలాంటి సమస్యనైనా తన చాకచక్యంతో పరిష్కరించడంలో విజయ్ కుమార్ కు ఎవరు సరిలేరని ఆయన కొనియాడారు. వైసిపి ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస్ మాట్లాడుతూ విజయ్ కుమార్ జోన్ 5 లో చేసిన సేవలు మరువలేవని, అన్నీ రాజకీయ పార్టీ నేతల విజ్ఞప్తులను పరిష్కరిస్తూనే భవన యజమానుదారులకు ఎంతగానో సహాయ సహకారాలు అందించేవారని కొనియాడారు. జర్నలిస్టులు గంట్ల శ్రీనుబాబు, పి రామకృష్ణ విజయ్ కుమార్ సేవలు మరువలేవని గుర్తు చేశారు. ఈ సందర్భంగా అందరూ విజయ్ కుమార్ ను ఘనంగా పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తన వెంటే ఉన్న డ్రైవర్ చెన్నూరి చెన్నారావు, గత 12 ఏళ్లుగా విజయ్ కుమార్ వెంటే సహాయ సహకారాలు అందించిన రిటైర్డ్ కమిషనర్ చెల్లా రావు తో పాటు టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సోషల్ మీడియాలో కళ్యాణి పంచకర్లపై అనుచిత పోస్ట్

భగ్గుమన్న భీమిలీ జనసైనికులు

విశాలాంధ్ర - కొమ్మాది: భీమిలీ నియోజకవర్గం జనసేన పార్టీ అధ్యక్షులు డా. సందీప్ పంచకర్ల సతీమణి కళ్యాణి పంచకర్లపై సామాజిక మాధ్యమాల్లో పరువు నష్టం కలిగించే విధంగా కల్పిత కంటెంట్ను వ్యాప్తి చేసినందుకు భీమిలి జనసైనికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ జన సైనికుల ఆధ్వర్యంలో శుక్రవారం విశాఖ నార్త్ సబ్ డివిజన్ ఏసీపీ అప్పలరాజు కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. "పప్పు అలియాస్ డియర్ శివుడు" అనే ట్విట్టర్ (ఎక్స్) యూజర్ కళ్యాణి పంచకర్లపై అత్యంత హేయమైన, దురుద్దేశపూరిత కల్పిత కంటెంట్ను పోస్ట్ చేశారని జనసైనికులు తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఏపీ కాలుష్య నియంత్రణ బోర్డు సభ్యుడు, భీమిలి జనసేన పార్టీ ఇన్చార్జ్ డా. సందీప్ పంచకర్ల, వారి సతీమణి శ్రీమతి కళ్యాణిని లక్ష్యంగా చేసుకుని ఈ తప్పుడు వీడియో ప్రచారం చేశారని ఆరోపించారు. ట్వీట్ క్లిప్లో చూపబడిన మహిళ శ్రీమతి కళ్యాణి పంచకర్ల అని పేర్కొంటూ,ఆమె బీచ్ రోడ్ లో మద్యం, గంజాయి తాగుతూ వీరంగం సృష్టించిందని, పోలీసు అధికారులపై సీసాలు విసిరి భర్త రాజకీయ స్థానాన్ని ఉపయోగించి బెదిరించారని తప్పుడు ఆరోపణలు చేశారని ఫిర్యాదులో తెలిపారు. వాస్తవానికి, వీడియోలో ఉన్న మహిళ శ్రీమతి కళ్యాణి పంచకర్ల కాదని, ఆమె ఆ సమయంలో నెలల గర్భవతిగా ఉంటూ నిరంతర వైద్య పర్యవేక్షణ, విశ్రాంతిలో ఉన్నారని జనసైనికులు స్పష్టం చేశారు. ?రాజకీయ దురుద్దేశమే కారణం ?ఈ తప్పుడు పోస్ట్ కేవలం ఆమె ప్రతిష్టను దెబ్బతీయడానికి, అగౌరవపరచడానికి, తద్వారా డా.సందీప్ పంచకర్లను మరియు జనసేన పార్టీ యొక్క ప్రజా ప్రతిష్టను దెబ్బతీయడానికి దురుద్దేశపూర్వకంగా చేసిన ప్రయత్నమని జనసైనికులు ఆరోపించారు. సోషల్ మీడియా దుర్వినియోగం వల్ల పంచకర్ల దంపతులు తీవ్ర మానసిక వేదనకు, పార్టీకి, సభ్యులకు తీవ్ర ఇబ్బందికి గురయ్యారని పేర్కొన్నారు. తప్పుడు, కల్పిత, రాజకీయ ప్రేరేపిత కంటెంట్పై కేసు నమోదు చేసి, పోస్ట్ సృష్టి, ప్రసారంతో సంబంధం ఉన్న వ్యక్తులందరిపై కఠిన చర్యలు తీసుకోవాలని జనసైనికులు ఏసీపీ అప్పలరాజును కోరారు. అలాగే, అభ్యంతరకరమైన ఈ పోస్ట్, వీడియోను వెంటనే తొలగించాలని, భవిష్యత్తులో ప్రజా ప్రతినిధులపై సోషల్ మీడియా ద్వారా పరువు నష్టం జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఫిర్యాదు కార్యక్రమంలో ఏ.ఎస్.సి.చైర్మన్ స్వామి నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు నక్కా శ్రీధర్, 6వ వార్డుఅధ్యక్షులు సంతోష్ నాయుడు,5వార్డు అధ్యక్షులు దేవర శివ, 7వార్డు అధ్యక్షులు నాగోతి నర్సింహనాయుడు, శ్రీకాంత్ రెడ్డి, వీర మహిళ పోతన అనురాధ,సన్యాసమ్మ, ప్రమీల,తదితరులు పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్‌ను కలిసిన గంటా రవితేజ

విశాలాంధ్ర - భీమిలి: భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కుమారుడు, యువ నాయకుడు గంటా రవితేజ కుటుంబ సమేతంగా శుక్రవారం మంగళగిరిలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. భీమిలిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు.. కొత్తగా వస్తున్న ప్రాజెక్టుల గురించి పవన్ కళ్యాణ్ కు రవితేజ వివరించారు. భీమిలి అభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారు. రవితేజ చేపడుతున్న స్వచ్ఛంద సేవ కార్యక్రమాలను అభినందిస్తూ, భవిష్యత్ లో మరింత విస్తృతం చేయాలని సూచించారు. రవితేజ సతీమణి, నారాయణ విద్యా సంస్థల డైరెక్టర్ శరణి, కుమారుడు ఆర్యన్ కూడా వెంట ఉన్నారు.